ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

• ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి

పామిడి: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి అన్నారు. బుధవారం రామగిరి, రామగిరి ఎగువ, దిగువ తండాలో ఎమ్మెల్యే గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. దారిపొడవునా పూలు వెదజల్లుతూ డప్పుల మోతల నడుమ గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి నాలుగున్నరేళ్లలో ఆయా కుటుంబాలకు అందిన లబ్ధిని వివరించారు. స్థానికులు సీసీరోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, కరెంటు తదితర సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే వాటిని పరిష్కరించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.

జగనన్నతోనే పేదల అభ్యున్నతి

ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్నతోనే పేదల అభ్యున్నతి సాధ్యమన్నారు. ప్రజాసంకల్ప పాదయాత్రలో ఇచ్చిన హామీల్లో 99 శాతం హామీలను నెరవేర్చారని గుర్తు చేశారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సీఎం జగన్ సర్కారు పాలన సాగిస్తున్నారన్నారు. సీఎంగా చంద్రబాబు ప్రజలకు ఏ మేలు చేసిందేమీలేదన్నారు. ఆయన హయాంలో ప్రజలు గుర్తు పెట్టుకొనేలా ఏ ఒక్క పథకం లేకపోవడమే ఇందుకు తార్కాణమన్నారు. అధికారం కోసం మోసపూరిత హామీలు ఇచ్చే అవినీతికి కేరాఫ్ అడ్రస్ అయిన బాబును, అవినీతిని ప్రశ్నించాల్సిన పవన్, అవినీతి చక్రవర్తి బాబుకు వత్తాసు పలుకుతున్న పవన్‌ను ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. అన్నివర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకెళ్తున్న వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి సీఎంగా ఆశీర్వదించాలన్నారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు మంజునాథ్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ పట్టణ, రూరల్ కన్వీనర్లు జోజోడే కుమార్, కే నారాయణరెడ్డి, గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ సోమశేఖర్, బోయ రామాంజనేయులు, సర్పంచ్ పార్వతి, నాయకులు బద్రీనాయక్, బోయ రామచంద్ర, అనుంపల్లి సూరి, ఆది నారాయణ, అబ్దుల్‌రజాక్ తదితరులు పాల్గొన్నారు.





రామగిరిలో సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి, ముచ్చుకుంటపల్లిలో సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

గడప గడపకూ సంక్షేమ పథకాలు: ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

నార్పల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల కోసం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ అందుతున్నాయని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని గంగనపల్లి, ముచ్చుకుంటపల్లి, తుంపెర గ్రామాల్లో ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డితో కలిసి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు ఆయా గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి నాలుగున్నరేళ్లలో ఆయా కుటుంబాలకు అందించిన లబ్ధిని వివరించారు. స్థానికులతో సమస్యలపై ఆరా తీశారు. ఈసందర్భంగా వారు పలు సమస్యలు తెలియజేయగా ఎమ్మెల్యే అధికారులతో అక్కడికక్కడే చర్చించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో టీడీపీ ప్రభుత్వం అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలను ఎలా కత్తిరించాలా అనే ఆలోచనతో పాలన సాగించారన్నారు. జగనన్న ప్రభుత్వం గడప గడపకూ వెళ్లి అర్హులను వెతికి మరీ లబ్ధి చేకూరుస్తోందన్నారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థలతో ఎలాంటి అవినీతి లేకుండా పథకాలు ప్రజలకు అందుతున్నాయన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగాలంటే జగనన్న మరోసారి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్‌పర్సన్ నాగరత్నమ్మ,రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్ నిట్టూరు రఘునాథ్‌రెడ్డి, అనంతపురం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి, ,ఎంపీపీ నాగేశ్వరావు, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికారి ప్రతినిధి మిద్దె కుళ్లాయప్ప, సర్పంచు కుల్లాయిరెడ్డి, కో ఆప్షన్ షాబీరా, నాయకులు ఎంఎస్ నాయుడు, రమణ, వెంకటరామిరెడ్డి, వెంకటరెడ్డి, రాజశేఖర్, సోము, పక్కీరరెడ్డి, నాగార్జునరెడ్డి, శ్రీరామిరెడ్డి, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు ఇంటి పట్టాల పంపిణీ

గుత్తి రూరల్: మండలంలోని ఊబిచెర్ల గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి బుధవారం తన క్యాంపు కార్యాలయంలో ఇంటి పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హత ఉండి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఇంటి పట్టాలను మంజూరు చేస్తామన్నారు. సీఎం జగన్ పార్టీలకు అతీతంగా అర్హులైన వారికి సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ఊబిచెర్ల గ్రామానికి చెందిన మహిళలు ఎమ్మెల్యేని పూలమాల, శాలువాతో సన్మానించారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ చిదంబరి, మండల అగ్రీ అడ్వైజరీ బోర్డు చైర్మన్ రామరంగారెడ్డి, వైఎస్సార్‌సీపీ నేత లక్ష్మీనారాయణ, గుత్తి పట్టణ సచివాలయ కన్వీనర్ రంగస్వామి పాల్గొన్నారు.



మహిళలకు పట్టాలు అందిస్తున్న ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

పనులు వేగవంతం చేయండి

తాడిపత్రి అర్బన్: పట్టణంలో అండర్ డ్రైనేజీ మరమ్మతు పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు, యువనేత కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి కాంట్రాక్టర్లకు సూచించారు. బుధవారం ఆయన పట్టణంలోని జేకే స్ట్రీట్, పాత కోట తదితర కాలనీల్లో అండర్ డ్రైనేజీ పనులను పరిశీలించారు. వీలైనంత త్వరగా పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను కోరారు. ఈయన వెంట నాయకులు సూర్యప్రభాకర్‌బాబు, కేశవరెడ్డి, అలీ తదితరులు ఉన్నారు.

తాడిపత్రిటౌన్: అయ్యవారిపల్లెలో బుధవారం వైఎస్సార్‌సీపీ యువనేత కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రజలు ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పేదలకు సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి జగనన్న ముఖ్యమంత్రి కావాలన్నారు. ఎంపీటీసీ లక్ష్మీనారాయణ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పల్లె నాగేశ్వరెడ్డి, నాయకులు అయ్యవారిపల్లి రామ్మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, శీనానాయక్, సోమేశ్వరరెడ్డి, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




జీకేస్ట్రీట్‌లో పనులను పరిశీలిస్తున్న సాయిప్రతాప్‌రెడ్డి

వరములివ్వు.. మహాలక్ష్మీ మాత!

గుత్తి రూరల్: దసరా శరన్నవ రాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని తాడిపత్రి, గుంతకల్లు, శింగనమల నియోజకవర్గాల్లోని అమ్మవార్ల ఆలయాల్లో బుధవారం పూజలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఉదయం నుంచి రాత్రి వరకూ అర్చకులు అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు చేపట్టారు. అమ్మవార్లు ప్రత్యేక రూపంలో దర్శనమివ్వడంతో భక్తులు తన్మయత్వంలో మునిగిపోయారు. పెద్దసంఖ్యలో మహిళలు అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. గుంతకల్లులోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఆర్యవైశ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు.



తాడిపత్రిలో అన్నపూర్ణేశ్వరిగా వేదగాయత్రీదేవి



తాడిపత్రిలో మహాలక్ష్మీగా చౌడేశ్వరీదేవి



తాడిపత్రిలో అన్నపూర్ణేశ్వరిగా మహంకాళీమాత



గుంతకల్లులో రాజశ్యామలదేవిగా కన్యకా పరమేశ్వరి



గుత్తి మండలం సేవాగఢ్‌లో మహాలక్ష్మి అలంకరణలో జగదాంబ



గార్లదిన్నె మండలం కల్లూరులో ప్రత్యేంగిరేదేవిగా వాసవీమాత



పెద్దపప్పూరులో అన్నపూర్ణేశ్వరిగా చౌడేశ్వరిదేవి




గుత్తిలో అన్నపూర్ణాదేవి అలంకారంలో సునామ జకినీ మాత



గుంతకల్లులో అన్నపూర్ణాదేవిగా కొల్హాపురీ మహాలక్ష్మి



పెద్దవడుగూరు మండలం క్రిష్టిపాడులో లలితాదేవిగా చౌడేశ్వరిదేవి



తాడిపత్రిలో గజలక్ష్మీ రూపంలో వాసవీమాత

పేదలందరికీ మెరుగైన వైద్యమే లక్ష్యం

తాడిపత్రి అర్బన్: రాష్ట్రంలోని పేదలందరికీ మెరుగైన వైద్యం అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ లక్ష్యమని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. బుధవారం అంబేడ్కర్‌నగర్‌లోని అర్బన్ హెల్త్ సెంటర్లో ఏర్పాటు చేసిన శిబిరాన్ని పరిశీలించారు. ఎమ్మెల్యే రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలు ఎంతో కష్టపడి సంపాదించిన డబ్బు మొత్తం వైద్యానికి ఖర్చు చేస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి పేదవాడికి ఉచితంగా వైద్యం అందించి ఆదుకోవాలనే ఉద్దేశంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. మున్సిపల్ కమిషనర్ జి.రవి, వైద్యులు, కౌన్సిలర్ రంగనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యాడికి: వైద్య సేవల్లో జగనన్న ప్రభుత్వం ఆదర్శంగా నిలుస్తోందని తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. వేములపాడు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్ ఆరోగ్యశ్రీతో రెండడుగులు ముందుకు కేస్తే ...ఆయన తనయుడు జగన్‌మోహన్ రెడ్డి నాలుగు అడుగులు ముందుకేసీ వైద్య బృందాన్నే ప్రజల ముగింటకు తెచ్చి పేదల ఆరోగ్యానికి భరోసా కల్పించారన్నారు. అనంతరం వైద్యంపై ప్రజలతో ఆరా తీశారు. సర్పంచు ఓంకారమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు విజయగౌరమ్మ, తహసీల్దార్ అలెగ్జాండర్, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొంబాయయి రమేష్ నాయుడు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు వెంటరామిరెడ్డి, యాడికి ఉప సర్పంచు కాసా చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దవడుగూరు: బుర్నాకుంట గ్రామంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. వైద్యులు శ్రీనివాసబాబు, శ్రీనివాసులరెడ్డి, అమర్‌నాథ్ 478 మందికి పరీక్షలు చేసి మందులు అందించారు. తహసీల్దార్ నాగభూషణ, ఎంపీడీఓ కుళ్లాయిస్వామి పాల్గొన్నారు.

గుత్తి: చెట్నేపల్లి అర్బన్ హెల్త్ సెంటర్‌లో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, చైర్ పర్సన్ వన్నూర్‌బీ, వైస్ చైర్ పర్సన్లు వరలక్ష్మి, పద్మలత కార్యక్రమాన్ని ప్రారంభించారు. వైద్యులు రోగులకు పరీక్షలు చేసి మందులు అందించారు. కౌన్సిలర్ అరవింద బాబు పాల్గొన్నారు.

గార్లదిన్నె: కొప్పలకొండ గ్రామ సచివాలయంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. వైద్యులు రోగులకు పరీక్షలు చేసి మందులు అందించారు.అనంతరం హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. ఎంపీపీ వెంకటనారాయణ, కేశవాపురం సర్పంచు రామాంజనేయులు, ఎంపీడీఓ విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రిటౌన్: వెంకటాంపల్లిల్లో బుధవారం జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం నిర్వహించారు. వైద్యులు కేశవానంద్, యశస్విని, శ్రీనివాసులరెడ్డి, జగదీష్ 306 మందికి పరీక్షలు చేసి మందులు అందజేసారు. ఎంపీడీఓ రంగారావు, తహసీల్దార్ మునివేలు పాల్గొన్నారు.

పెద్దపప్పూరు: దేవునిఉప్పలపాడులో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం ఏర్పాటు చేశారు. వైద్యులు కళ్యాణ్ కుమార్, ఉషారాణి రోగులకు పరీక్షలు చేసి మందులు అందించారు. తహసీల్దార్ లక్ష్మానాయక్, ఎంపీడీఓ రామకృష్ణ, జెడ్పీటీసీ సభ్యురాలు రమాదేవి పాల్గొన్నారు.

గుత్తి రూరల్: మండలంలోని కొత్తపేట గ్రామంలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. బేతాపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారులు సందీప్‌యాదవ్, దేవేంద్రనాయక్ రోగుకులకు పరీక్షలు చేసి మందులు అందించారు. ఎంపీపీ గాండ్లపాటి విశాలాక్షి, వైస్ ఎంపీపీ సుద్దల తిరుపాలమ్మ, సర్పంచు గురుమస్తాన్, ఎంపీడీఓ శివాజీరెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పుష్పావతి పాల్గొన్నారు.



రోగులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక

యాడికి: మండంలోని కోనుప్పలపాడు గ్రామంలో బుధవారం టీడీపీ నుంచి 20 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. గ్రామానికి చెందిన జేసీ దివాకర్ రెడ్డి ప్రధాన అనుచరుడు క్లాస్ వన్ కాంట్రాక్టర్ చవ్వా గోపాల్ రెడ్డి బంధువులు, అనుచరులు వైఎస్సార్‌సీపీ నాయకులు కోనా వెంకటశివారెడ్డి, జగదీశ్వర రెడ్డి, దేవనాథరెడ్డి, మోహన్ రెడ్డి, రవికుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి ఎమ్మెల్యే కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఒంటెద్దు రామకేశవరెడ్డి, కులశేఖర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, కిరణ్‌కుమార్ రెడ్డి, రవికుమార్‌తో పాటు మరో 15 కుటుంబాలకు చెందిన వారు ఉన్నారు. ఈ సందర్భంగా ఒంటెద్దు బ్రదర్స్ మాట్లాడుతూ టీడీపీ నాయకుడు చవ్వా గోపాల్ రెడ్డి తమ ఇంటికి దారిలేకుండా సీసీ రోడ్డుపై ఇనుప కంచె బిగించారని తెలుసుకున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి వెంటనే కంచె తొలగింపజేశారన్నారు. పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మహిళా రాష్ట్ర కార్యదర్శి పేరం స్వర్ణలతా రెడ్డి, మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు వెంకటరామిరెడ్డి, ఉప సర్పంచు కాసా చంద్రమోహన్, సీనియర్ నాయకుడు బ్రహ్మానందరెడ్డి, నాయకులు బాలగంగయ్య తదితరులు పాల్గొన్నారు.



వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

నేడు ఆరోగ్య సురక్ష శిబిరాలు

శింగనమల: బుక్కరాయసముద్రం మండలం సిద్దరాంపురం, శింగనమల మండలం రాచేపల్లి, యల్లనూరు మండలం గొడ్డుమర్రి సచివాలయంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు నిర్వహించనున్నారు. ఆరోగ్య సమస్యలున్న వారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.

యాజమాన్య పద్ధతులు పాటించాలి

బుక్కరాయసముద్రం: రైతులు ఆముదం పంటలో యాజమాన్య పద్ధతులు పాటించాలని రేకులకుంట వ్యవసాయ పరిశోధనా స్థానం అధిపతి, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సహదేవరెడ్డి పేర్కొన్నారు. బుధవారం రేకులకుంటలో అఖిల భారత సమన్వయ పరిశోధనా పథకం కింద ఆముదం రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సహదేవరెడ్డి ఆముదంలో తెగుళ్లు, వాటి నివారణ మార్గాలను వివరించారు. శాస్త్రవేత్తలు డాక్టర్ పవన్, డాక్టర్ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి హెచ్చెల్సీకి సాగునీరు

పెద్దవడుగూరు: మండలంలోని హెచ్చెల్సీ ఆయకట్టుకు శుక్రవారం నుంచి సాగునీరు అందించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఎద్దుల శరభారెడ్డి తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలోని రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఇటీవలఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, అనంతపురం ఎంపీ తలారి రంగయ్య దృష్టి కి తీసుకెళ్లామన్నారు. వారు ఉన్నతాధికారులతో చర్చించి త్వరగా సాగునీరు అందించాలని ఆదేశించారన్నారు. స్పందించిన అధికారులు త్వరలోనే సాగునీరు అందిస్తామని ప్రకటించారన్నారు.

క్లుప్తంగా

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన తప్పనిసరి



అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

గుంతకల్లు రూరల్: అగ్నిప్రమాదాల నివారణపై ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని అగ్నిమాపక శాఖ జిల్లా అధికారి శ్రీనివాస్‌రెడ్డి, ఐఓసీ చీఫ్ డిపో మేనేజర్ నవీన్‌కుమార్ పేర్కొన్నారు. నక్కనదొడ్డి వద్ద నున్న ఐఓసీ డిపోలో బుధవారం సిబ్బందికి అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా సెట్ అనే పరికరం ద్వారా స్పృహ కోల్పోయిన వారిని ఎలా కాపాడాలి, పొగలో చిక్కుకున్న వారిని ఎలా రక్షించాలి అనే విషయాలను తెలియజేశారు. అగ్నిమాపక శాఖ సత్తెనపల్లి ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ అధికారి బాలరాజు, గుంతకల్లు సహాయ జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి అశ్వర్థ తదితరులు పాల్గొన్నారు.

పండ్ల మొక్కలను కాపాడండి

యల్లనూరు: మండల వ్యాప్తంగా రైతులు సాగు చేసిన పండ్ల మొక్కలను కాపాడాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు ఏపీఓ షబ్బీర్‌బాషా అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కూలీలకు పనులు గుర్తింపు కోసం గ్రామసభల్లో తీర్మానాలను చేయించాలన్నారు. పండ్లమొక్కల పెంపకాన్ని విరివిగా చేపట్టాలన్నారు. ఈసీ బబ్లు, ఫీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ గుర్తు తెలియని మహిళ మృతి



మృతి చెందిన గుర్తు తెలియని మహిళ

గుత్తి: పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో బుధవారం చికిత్స పొందుతూ ఓ గుర్తు తెలియని మహిళ మృతి చెందింది. వివరాలు.. రెండు రోజుల క్రితం మహిళ ఆయాసం, జ్వరంతో ఆసుపత్రిలో చేరింది. పరిస్థితి విషమించడంతో ఉదయం చెందింది. పోస్టుమార్టం గదిలో రెండు రోజుల పాటు మృత దేహాన్ని ఉంచుతామని వైద్యులు తెలిపారు. ఘటనపై హెడ్ కానిస్టేబుల్ హనుమంతు కేసు నమోదు చేశారు.

ఓటు నమోదుపై అవగాహన



ఓటు నమోదుపై అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ మునివేలు

తాడిపత్రిటౌన్: పట్టణంలోని సర్ సీవీ రామన్ ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం విద్యార్థులకు ఓటరు నమోదుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ మునివేలు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఓటుతో ఉత్తమ సామాజాన్ని నిర్మించవచ్చని కళాశాల ప్రిన్సిపాల్ ఇంధూదర్‌రెడ్డి అన్నారు. కార్యక్రమ సమన్వయకర్త అశోక్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏఐబీకేఎస్ యూత్ ప్రెసిడెంట్‌గా మంజునాథ్‌రావు

పామిడి: ఆల్ ఇండియా భావసార క్షత్రియ మహాసభ యూత్ ప్రెసిడెంట్(ఏఐబీకేస్)గా పామిడివాసి యూ మంజునాథ్‌రావు ఎంపికయ్యారు. ఈ మేరకు బుధవారం ఏపీబీకేఎస్ జనరల్ సెక్రెటరీ కే కిరణ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఏపీబీకేఎస్ అభివృద్ధికి కృషి చేస్తామని ఈసందర్భంగా నూతన యూత్ ప్రెసిడెంట్ తెలిపారు.

విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు భూమిపూజ



భూమి పూజ నిర్వహిస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్: హీరాపురం గ్రామంలో విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు బుధవారం ప్రజాప్రతినిధులు, అధికారులు భూమి పూజ నిర్వహించారు. సబ్‌స్టేషన్ ఏర్పాటుతో విద్యుత్ సరఫరాలో సమస్యలు తొలగిపోనున్నట్లు విద్యుత్ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రమణమ్మ , వైఎస్సార్‌సీపీ నేత సుంకిరెడ్డి, తహసీల్దార్ మునివేలు, ట్రాన్స్‌కో ఏడీఈ రఘు, ఏఈ సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు... భవితకు అవరోధాలు

గార్లదిన్నె: బాల్య వివాహాలు భవితకు అవరోధాలు అని మహిళ పోలీస్ షేక్ రజియాబేగం పేర్కొన్నారు. బుధవారం కల్లూరులో బాల్య వివాహాలపై మహిళలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్యవివాహాలతో ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. అనంతరం దిశ, పోక్సో చట్టాలపై అవగాహన కల్పించారు.

నాటుసారా విక్రేత అరెస్ట్

గుంతకల్లు రూరల్: పట్టణంలోని బీరప్ప సర్కిల్ వద్ద నాటుసారా విక్రయిస్తున్న నరసింహులు అనే వ్యక్తిని బుధవారం అరెస్ట్ చేసినట్లు ఎక్సైజ్ సీఐ మహేష్ కుమార్ తెలిపారు. టాస్క్‌ఫోర్స్ సీఐ శ్రీనివాసులు, సిబ్బంది నిందితుడి నుంచి 35 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారన్నారు.

ఇంటి స్థలాలు ఇవ్వాలని వినతి

తాడిపత్రి: పట్టణంలో పనిచేసే వెల్డింగ్, మెకానిక్ కార్మికులు తమకు ఇంటి స్థలాలు కేటాయించాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని కోరారు. బుధవారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే ఇంటి స్థలాలు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. వక్ఫ్‌బోర్డ్ సెక్రటరీ బాబా, వైఎస్సార్‌సీపీ నాయకులు గోరా, యాసీన్, చోటు బాయ్ పాల్గొన్నారు.

పోలీసులకు జింకపిల్ల అప్పగింత

తాడిపత్రి: చుక్కలూరుకు వెళ్లే రహదారిలో బుధవారం రాత్రి దొరికిన జింక పిల్లను ఓ వాహనదారుడు పట్టణ సీఐ హమీద్‌ఖాన్‌కు అప్పగించారు. వెంటనే ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించి జింకపిల్లను అందజేశామని సీఐ తెలిపారు.

21 నుంచి చింతలరాయుడి బ్రహ్మోత్సవాలు



ఆహ్వానపత్రికను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రి అర్బన్: చింతల వెంకటరమణస్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 21న ప్రారంభంకానున్నాయి. ఈమేరకు బ్రహ్మోత్సవాల ఆహ్వానపత్రికను ఆలయ నూతన ధర్మకర్తల మండలి అధ్యక్షుడు వేలూరు మురళీప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తన నివాసంలో విడుదల చేశారు. బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే భక్తులను కోరారు.

నేడు ఆలయ చైర్మన్ ప్రమాణం

చింతల వెంకటరమణస్వామి ఆలయం ధర్మకర్తల మండలి నూతన చైర్మన్‌గా వేలూరి మురళీప్రసాద్ రెడ్డి గురువారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఉదయం 8 గంటలకు ఆలయ ప్రాంగణంలో కార్యక్రమం జరగనుంది.